09ATP06_09ATP06.qxd 06-07-2025 PM 11:34 Page 1



## అభివృద్ధి, సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం



సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

**ధర్మవరం, జూలై 6(ప్రభాతవార్త)**

అభివృద్ధి, సంక్షేమమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యంగా పనిచేస్తున్నారని 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాదానాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వార్డులో ఆయన టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. . రాష్ట్రం లోటుబడ్జెట్లో ఉన్న ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కోక్క పథకాన్ని అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద నగదును రైతుల ఖాతాల్లో జమవుతు ందన్నారు. తాము చెప్పిన విధంగానే తల్లికి వందనం కింద పిల్లలుఎంతమందికి రూ.13వేలు చొప్పున అందించామన్నారు. అదే వైసీపీ హయాంలో ఒక్కరికి మాత్రమే అందించారన్నారు. అదేవిధంగా ఆగస్టు 15వతేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రతినెల ఎన్నికష్టాలు, నష్టాలున్న చెప్పిన విధంగానే వృద్ధులకు, వికలాంగులకు ఒకటో తేదీ తెల్లవారుజామునే పింఛన్లను అందజేసు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీమల రామాంజి, క్లస్టర్ రామాంజి. బూత్కన్వీనర్లు, సెక్షన్ ఇన్చార్జు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8 న అమరాపురంలో వైయస్సార్ జయంతి వేడుకలు



ఎం వాగేష్

**అమరాపురం జూలై 6 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం నందు వైయస్ రాజశేఖర్ రెడ్డి సర్కిల్ వద్ద ఈనెల 8వ తేదీ మంగళవారం 9.30 గంటలకు మహానేత దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు అమరాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం వాగేష్ తెలిపారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు, కావున మండలంలోని ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు,వార్డు మెంబర్లు,మాజీ డీలర్లు, వైకాపా ముఖ్యనాయకులు, కార్యకర్తలు, వై.యస్.ఆర్ మరియు జగనన్న అభిమానులు,పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తొలి ఏకాదశి సందర్భంగా విశేష పూజలు



విశేష పూజలు దృశ్యం

**అమరాపురం జూలై 6 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం నందు పురాతన కాలం నాటి శ్రీ ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం అర్చనలతోపాటు విష్ణు సహస్రనామం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా, ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనిధి బట్టర్ విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## రత్నాస్ కిచెన్ ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర వైకాపా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు



ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం

**అమరాపురం జూలై 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హలుకూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు హలుకూరు సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన రత్నాస్ కిచెన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు పాల్గొన్నారు. బెంగళూరు జెపి నగర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని రిబ్బన్ కట్ చేసి రత్నాస్ కిచెన్ ను ప్రారంభించి దేవత పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన ప్రముఖులకు హలుకూరు సురేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా మొహరం వేడుకలు



బాబయ్యను అలంకరించిన దృశ్యం

**అగళి, జులై 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆలూరి గ్రామంలో మొహరం వేడుకలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మొహరం సందర్భంగా బాబయ్య సారెలను వివిధ రథాల పూలతో విద్యుత్ దీపాలతో చూడ ముచ్చటగా అలంకరించారు. ప్రతి యేటా ఈ గ్రామంలో బాబయ్య వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ బాబయ్య పండుగ వేడుకల్లో పాల్గొంటే అన్ని మంచే జరుగుతాయని, శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

## నూతన బోరుకు మోటారు పంపును వదిలిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, జులై 6 ప్రభాతవార్త**



నూతన బోరుకు మోటారు పంపును వదులుతున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

మండల పరిధిలోని ఉల్లికెర గ్రామ సమీపంలో వెలిసిన గుడ్డద రంగనాథస్వామి దేవాలయం వద్ద నీటి సమస్య ఉందని గ్రామస్తులు గత పది రోజుల క్రితం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకుపోగా అందుకు స్పందించిన ఎమ్మెల్యే, గుండుమల తిప్పేస్వామి అక్కడ కొత్తబోరును తవ్వించారు. అందులో సంవృద్ధిగా నీరు పడ్డాయి. సదరు బోరుకి కొత్తగా మోటారు, స్టార్టర్తోపాటు, పైపులను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు చేతుల మీదుగా వదిలారు. ఇక దేవాలయానికి నీటి సమస్య ఉండదని భక్తులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్చార్జ్ శివకుమార్, మార్కెట్యార్డు డైరెక్టర్ శిల్పా కెంచు యాదవ్, నాయకులు మంజునాథ్, రాజన్న, భూతరాజు, రాజ్గోపాల్, శివన్న, సర్పంచు రంగప్ప, హరీష్, మంజునాథ్, సురేష్, సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, మల్లేష్, లింగప్ప, రామచంద్రప్ప, ఎంపిపి రేణుకాకామరాజు తదితరులు పాల్గొన్నారు.

## అణగారినవర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్‌రామ్ కృషి అజరామరం

-జయంతి వర్ధంతి సందర్బంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు



పంచాయతీ కార్యాలయం ఆవరణంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 6 ప్రభాతవార్త**

అణగారినవర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్‌రామ్ చేసిన కృషి అజరామరమని చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మీనుగ గోపాల్, ప్రజా సంఘాల నాయకుడు పాల్తూరు ఆనంద్‌రాజ్ కొనియాడారు. దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 39వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1935లో దళితుల సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో కీలకపాత్ర పోషించారన్నారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికై ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బండారు ఓబులేసు, పాల్తూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3న జిల్లాస్థాయి యోగాసన పోటీలు

-యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అనంతపురం సమావేశంలో నిర్ణయం



జిల్లాస్థాయి యోగాసన పోటీల గూర్చి సమావేశమైన చర్చిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 6 ప్రభాతవార్త**

ఆగస్టు 3వ తేదీన ఉరవకొండలో జిల్లాస్థాయి యోగాసన పోటీలు భారత ప్రభుత్వ క్రీడల మంత్రిత్వశాఖ ద్వారా గుర్తింపు పొందిన యోగాసన భారత్ ఆధ్వర్యంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అనంతపురం వారిచే అసోసియేషన్ ఆఫ్ యోగా ఇన్ ఉరవకొండ వారి సహకారంతో జరుగుతాయని ఆయుర్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాటికొండ వెంకట్ తెలిపారు. ఈ విషయమై ఆదివారం యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అనంతపురం ప్రతినిధులు ప్రతినిధులు రాజశేఖర్‌రెడ్డి, దివాకర్, మారుతి, ప్రహల్లాద్‌తో ఆదివారం జరిగిన సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి యోగాసన పోటీల్లో 10 సంవత్సరాల వయసుగల పిల్లల నుండి సీనియర్ సిటిజన్ల వరకు అందరూ పాల్గొనవచ్చన్నారు. ఇచ్చిన సిలబస్ ఆధారంగా యోగాసన, రితమిక్ యోగా, ఆర్టిస్టిక్ యోగాలపై పోటీలు నిర్వహించి విజేతలను సత్కరిస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలకు 10వ తరగతి తరువాత ఉన్నత కళాశాలల్లో ప్రవేశం, ఉద్యోగాల్లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయూర్ ప్రతినిధులు దివాకర్, నాగమల్లి ఓబులేష్, టి.గణేష్‌బాబు, సి.మారుతి ప్రసాద్, శ్రీదేవి, శైలజ, లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు-నీటి సమస్య తీర్చాలని ప్రజల విజ్ఞప్తి

- వెంటనే బోరు మంజూరు చేయించిన ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



బోర్‌వెల్ తెప్పించి తవ్విస్తున్న దృశ్యం

**అగళి, జులై 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇరిగేపల్లిపంచాయితీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు నీటినిసమస్యను తీర్చాలని నాయకులకు విన్నవించుకోగా సదరు సమస్యను ఎమ్మెల్యే ఎంఎస్.రాజు దృష్టికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకుపోగా సత్వరమే బోరు మంజూరు చేయించారు. వెంటనే బోర్‌వెల్ తీసుకొచ్చి పూజ చేసి పనులను ప్రారంభించారు. అందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శిల్పా కెంచు యాదవ్, నాయకులు మంజునాథ్, రాజన్న, భూతరాజు, రాజ్‌గోపాల్, శివన్న, సర్పంచు రంగప్ప, హరీష్, మంజునాథ్, సురేష్, సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, మల్లేష్, లింగప్ప, రామచంద్రప్ప, ఎంపిపి రేణుకాకామరాజు తదితరులు పాల్గొన్నారు.

## వన్నూరుస్వామి పీర్లకు గుర్రం, శంకు చక్రాలు బహూకరణ

-2 కేజీల వెండితో తయారు చేయించిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

**ఉరవకొండ, జూలై 6 ప్రభాతవార్త**



పెద్ద వన్నూరుస్వామి, చిన్న వన్నూరుస్వామి పీర్లకు గుర్రం, శంకుచక్రాలను అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని పెద్ద, చిన్న వన్నూరుస్వామి పీర్లకు గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రుషేంద్ర, ప్రశాంతి దంపతులు 2 కేజీల వెండితో తయారు చేయించిన వెండి గుర్రం, శంకు చక్రాలను బహూకరించారు. మోహర్రం పండుగ వేడుకల్లో భాగంగా గ్రామంలో పెద్ద సరిగెత్తు జరుగగా మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి పీర్ల చావిడి నిర్వాహకులకు వాటిని అందజేసి చదివింపులు, ప్రార్థనలు నిర్వహించారు. మొక్కు చెల్లించుకోవడం గుర్రం, శంకు చక్రాలను ప్రత్యేకంగా తయారు చేయించినట్లు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రుషేంద్ర తెలిపారు.

## ఏడాది సుపరిపాలన తొలి అడుగు కరపత్రికల పంపిణీ



ఇంటింటికి కరపత్రాలు పంపిణీ దృశ్యం

**అమరాపురం జులై 6 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం 14వ వార్డు నందు ఆదివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఏడాదిలోపు ప్రతి ఇంటికి చేరిన సంక్షేమ పథకాల గురించి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్ ఆధ్వర్యంలో వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కేఎన్ఎమ్ శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్, తల్లికి వందనం, పింఛన్లు పెంచడం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమరాపురం పంచాయతీ టిడిపి అధ్యక్షుడు ఎంజారప్ప, ఉపాధ్యక్షుడు హరీష్ కుమార్,భూత్ ఇంచార్జ్ నాగన్న, జాలిబావిఈరలింగప్ప, ఈ షాప్ మంజునాథ్, కాంత రాజు, మంజునాథ్, దాదా పీర్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకలవ్య జయంతి సందర్భంగా అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో ఎస్సై సోమశేఖర్. రాష్ట్ర అధ్యక్షులు ఎబిలి శ్రీరాములు

**బత్తలపల్లి, జూలై 6 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రి నందు ఏకలవ్య జయంతి సందర్భంగా అన్నదానకార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ సోమశేఖర్, ఏపీ ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎబిలి శ్రీరాములు, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీకాంతమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వాపరయుగ చరిత్రలో నిలిచిపోయిన ధీరుడు ఏకలవ్యుడిని స్మరించుకుంటూ, గత ఏడు సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని ఎరుకుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏకలవ్యుడి గురించి ప్రజలందరికీ తెలిసిన విషయమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘం నాయకులు సాకే వెంకట్రామయ్య, సాకే గోవిందు. పెనుకొండ చంద్రయ్య. పామిడి రామాంజనేయులుతో పాటు పలువురు ఎరుకుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆషాడ ఏకాదశి వేడుకలు



సాంప్రదాయం నృత్యం చేస్తున్న బాల్ వికాస్ విద్యార్థులు



వేలాదిగా హాజరైన మహారాష్ట్ర భక్తులు.

**పుట్టపర్తి రూరల్ జులై 6 ప్రభాతవార్త**

పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఆషాడ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. మహారాష్ట్ర,పూణే,గోవా నుండి పుట్టపర్తికి వచ్చిన భక్తులు సత్య సాయి మహా సమాధి చెంత వేదమంత్రంతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర నుంచి తెచ్చిన పాండురంగని పల్లకిని సమాధి చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమితమైన భక్తితో పాండురంగని కీర్తనలతో కూడిన నాటికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా భక్తులు పాండురంగ నామస్మరణ స్మరిస్తూ జై జై ధ్వనులతో ప్రశాంతి నిలయం మారు మోగిపోయింది. తిరిగి సాయంత్రం మహారాష్ట్ర కు చెందిన బాలవికాస్ పిల్లలచే అద్భుతమైన నృత్య రూపక ప్రదర్శించారు. ఈ నాటికలో యువత నడవవలసిన సన్మార్గాలను వివరిస్తూ ప్రదర్శించారు. అనంతరం వారి సాంప్రదాయ నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది మహారాష్ట్ర భక్తులతో పాటు విదేశీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగుపై చౌడేశ్వరి కాలనీలో ఇంటింటా ప్రచారం



ఇంటింటా కరపత్రాల పంపిణీలో టిడిపి నేతలు

**గోరంట్ల, జులై 6 ప్రభాతవార్త**

గోరంట్ల పట్టణంలోని నేత కార్మికులు నివాసముండే చౌడేశ్వరి కాలనీలో ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన నేపథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి కాలనీలో స్థానిక పార్టీ నాయకులు బూత్ కన్వీనర్ మునిస్వామి, పార్టీ నాయకులు గిరిధర్‌గౌడ్, దేవాంగం శ్రీనివాసులు, బొబ్బిలి రాము, గిద్దలూరి రామ్మోహన్, వట్టే సుధాకర్, వార్డు మెంబర్లు నాగరాజు, రామచంద్ర, బండ మహేష్ తదితరుల నేతృతంలో పార్టీ ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంచుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, పట్టణ సర్పంచు సరోజ నాగేనాయక్, నిమ్మల చంద్రశేఖర్, నరేష్, ఉత్తమరెడ్డి, నిమ్మల శ్రీధర్, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, వార్డు మెంబర్ లక్ష్మీ నాగరాజు, రామచంద్ర, ఉమర్‌ఖాన్, దేవాంగం శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ మునిస్వామి, బొబ్బిలి రాము, మేకల జయరాం, రుషభ, చాంద్‌బాషా, గుంటిపల్లిచంద్ర, కురువ మల్లికార్జున, మల్లాపల్లి నరేష్‌యాదవ్, వట్టే సుధాకర్, రామ్మోహన, నిమ్మల కృష్ణమూర్తి, బండా మహేష్, టైలర్ లక్ష్మీనరసింహ, కమ్మవారిపల్లి మాజీ డీలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 9న అఖీల భారత సార్వత్రిక సమ్మె



పోస్టర్లు గోడ పత్రికలు విడుదల చేస్తున్నప్పటి దృశ్యం

**బళ్లారి, జూలై06, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఈనెల 9న దేశవ్యాప్తంగా అఖిలభారత సార్వత్రిక సమ్మె చేపట్టనున్నట్లు బళ్లారి జిల్లా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి తెలిపింది. స్థానిక పత్రికాభవన్‌లో ఆదివారంనాడు ఏర్పాటు చేసిన పత్రికాగోష్టిలో సీఐటీయూ నాయకుడు జె.సత్యబాబు, ఏఐయూటీయూసీకి చెందిన ప్రమోద్, ఆదిమూర్తిలు జేసీటీయూపరంగా మాట్లాడుతూ కార్మికుల్ని గులాంల కింద చేర్చే నాలుగు కార్మిక అధికరణాలను రద్దు చేయాలని, కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న విధానాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కార్మికులకు కల్పించిన అభివ్యక్తి స్వాతంత్ర్యం, భిన్నాభిప్రాయాల హక్కు, ధార్మికస్వేచ్ఛ, వివిధ సంస్కృతులు, భాషలు చట్టం ముందు సమానత, దేశ ఫెడరల్ రచన తదితర అంశాలపై జరుగుతున్న దాడిని ఆపాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఈ సమ్మెను చేపడుతున్నట్లు తెలిపారు. అందరికీ ఉచిత విద్య, ఆరోగ్యం హక్కు, నీరు నైమల్యత హక్కును కల్పించాలని, నూతన విద్యావిధానం-2020ని రద్దు చేయాలని, సగటు మనిషికి గృహవసతి కల్పించాలని, నాలుగు కార్మిక అధికరణాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ పోరాటం చేపడుతున్నట్లు చెప్పారు. పత్రికాగోష్టిలో కర్ణాటక రాజ్య రైతుసంఘం నాయకుడు సంగనకల్ క్రిష్ణ, కర్ణాటక ప్రాంత రైతుసంఘం అధ్యక్షుడు వి.ఎస్.శివశంకర్, ఏఐకేకేఎంఎస్‌కు చెందిన హనుమంతప్ప, బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన ఘన మల్లికార్జున, అఖిలభారత బీమా నౌకర్ల సంఘం నాయకుడు వి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భావ సమైక్యతకు సంకేతంగా మొహర్రం




పీర్ల చావిడీలలో భక్తితో నమస్కరిస్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

**బళ్లారి, జూలై06, ప్రభాతవార్త**

హిందూ-ముస్లిం ప్రజల భావైక్యతకు ప్రతీకగా ఉన్న పండగ మొహర్రం పండగ అని బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి అన్నారు. నగరంలో వివిధ చోట్ల జరుగుతున్న మొహర్రం పండగ వేడుకల్లో పాల్గొని పీర్ల దేవుడి దర్శనం పొంది మాట్లాడారు. హిజ్రీ క్యాలెండర్‌లో ముస్లిం సమాజానికి నూతన సంవత్సరం ప్రారంభ దినాన్ని సూచించే మొదటి నెల ఇదేనని రంజాన్ అనంతరం ఇస్లామిక్ క్యాలెండర్‌లో ఇది రెండో పవిత్రమైన మాసంగా పరిగణించడం జరుగుతుంది. ప్రవక్త మహమ్మద్ మనవడు హజరత్ ఇమామ్‌హుసేన్ మృతికి సంతాపం వ్యక్తం చేసే మాసంగా ముస్లిం సోదరులు ఆచరిస్తారని ఎమ్మెల్యే చెప్పారు. నగరంలోని గోనాళ్, గుగ్గరహట్టి, కప్పగల్ రోడ్డు ప్రాంతాల్లో హసన్-హుసేన్ అలాయి పీర్ల దేవుళ్ల దర్శనం పొంది మొహర్రం వేడుకల్లో పీర్ల దేవుళ్లను మోసుకుని వెళ్లే భక్తులకు, సంబంధీకులకు ఎమ్మెల్యే సన్మానించారు. శాంతి, సౌభాతృత్వానికి మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని ఈ మొహర్రం పండగలో భక్తులు ప్రజలకు చాటి చెబుతూ వేడుకలు ఆచరిస్తారని చెప్పారు. ఈ సందర్భంలో నాయకులు సుబ్బరాయుడు, హొన్నప్ప, హగరి గోవిందులతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలి




మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి

**ధర్మవరం, జూలై 6, ప్రభాతవార్త**

పెండింగ్లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచం ద్రారెడ్డిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యూటీఎఫ్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటుచేయాలని ఒక వేళ కమిషన్ ఏర్పాటు ఆలస్యమయ్యే పక్షంలో ఉద్యోగులకు 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలన్నారు. మెమో 57 ప్రకారం సెప్టెంబరు 2024కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన 11వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్సన్ విధానాన్ని వర్తింపచేయాలని డిమాండ్చేశారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణనాయక్, ధర్మవరం జోన్ నాయకులు ఆం జనేయులు, రామాంజినేయులు, సాయిగణేశ్, వెంకటకిశోర్, యూటీఎఫ్ రిటైర్డ్ పెన్సనర్స్ నాయకులు హనుమంతరావు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- వన్ టౌన్ సిఐ బి.మనోహర్



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న సిఐ మనోహర్

గుంతకల్లు, జులై 6 ప్రభాతవార్త

ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వన్ టౌన్ సిఐ బి.మనోహర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని భాగ్యనగర్‌లో శ్రీరామభక్త ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ, జన విజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యుల చేత సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరాన్ని సిఐ ప్రారంభించారు. దాదాపు 100 మంది రోగులను గుండె వైద్య నిపుణులు డాక్టర్ నితీష్‌కుమార్ పరీక్షించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలేరమ్మ ఆలయ కమిటీ ధర్మకర్త మేస్త్రి దొడ్డప్ప, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు టిజి సురేష్, కార్యదర్శి నాగార్జున, గురుస్వామి లక్ష్మినారాయణ, జన విజ్ఞాన వేదిక నాయకులు నీలకంఠ, నారాయణస్వామి, న్యాయవాది నాగార్జున, క్యాంప్ ఆర్గనైజర్ ఉప్పర రమేష్, శ్రీకాంత్, భావన, కస్తూరి పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్‌ముఖర్జీ జయంతి వేడుకలు



ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

గుంతకల్లు, జులై 6 ప్రభాతవార్త

భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్‌ముఖర్జీ జయంతి వేడుకలను బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లూరి లక్ష్మినారాయణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్ మాట్లాడుతూ దేశ ఐక్యతకు ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. అంతకుముందు శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రప టానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాత గుంతకల్లుకు చెందిన బి.బాల, రాజశేఖర్‌లు బిజెపిలో చేరారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు, నాయకులు గుర్రం సూర్యనారాయణ, విజయలక్ష్మి, మహేష్, నారాయణరెడ్డి, శివశంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

గుంతకల్లు, జులై 6 ప్రభాతవార్త



ఏకలవ్యుని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ ఏకలవ్యుని దీక్ష, పట్టుదలను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమలపాడు నారాయణస్వామి, వివేకానంద, సాగర్ పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా ఏకాదశి వేడుకలు




గుత్తి, జులై 6 ప్రభాతవార్త

ఆషాడమాసం తొలి ఏకాదశి పురస్కరించుకొని గుత్తి పట్టణంలో ఆదివారం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, అర్చనలు, మహామంగళహారతి, తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీభీమలింగేశ్వర స్వామి ఆలయం, హరిహరపుత్ర శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో ఏకాదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఆమిద్యాలతో శంకు చక్రాలతో దర్శనమిచ్చిన లాలుస్వామి పీర్లు

-మోహర్రం వేడుకల్లో భాగంగా వైభవంగా పెద్ద సరిగెత్తు



ఉరవకొండ, జులై 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో జరుగుతున్న మోహర్రం పండుగ వేడుకల్లో భాగంగా ఆదివారం లాలుస్వామి పీర్ల దేవుడు శంకు చక్రాలతో దర్శనమిచ్చారు. పెద్ద సరిగెత్తు సందర ్భంగా ఆదివారం ఆనవాయితీ ప్రకారం స్వామివారికి విష్ణుమూర్తి చిహ్నాలైన శంకు, చక్రాలను అలంకరించి ప్రత్యేక చదివింపులు, ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున భారీ ఊరేగింపులుగా తరలివచ్చి పానకాలు సమర్పించి చక్కెర, బెల్లం తులాభారాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## వ్యక్తి పై దాడి...ఇద్దరిపై కేసు నమోదు...!

ధర్మవరం, జులై 6 (ప్రభాతవార్త)

పట్టణంలోని కేతిరెడ్డికాలనీకి చెందిన కొడిగి రామాంజినేయులుపై ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. దీంతో దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు... రామాంజినేయులు పెద్దకుమారుడు రవి, కోడలు లక్ష్మీతేజల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో లక్ష్మీతేజ మామగారైన నాగభూషణం, మునిస్వామి లు వచ్చి కొడిగి రామాంజినేయులు పై దాడి చేశారు. ఈ మేరకు రామాంజినేయులు ఆదివారం ఇచ్చిన ఫిర్యాదుమేరకు నాగభూషణం, మునుస్వామిలపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

## 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెకు కౌలు రైతు సంఘం మద్దతు

-కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి

ఉరవకొండ, జులై 6 ప్రభాతవార్త

ఈనెల 6వ తేదీన జరిగే దేశవాప్త కార్మిక సమ్మెకు ఏపీ కౌలు రైతు సంఘం సంపూర్ణ మద్దతునిస్తోందని సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేణుమాకులపల్లి సురేష్, పెద్దముష్టూరు వెంకటేశులు తెలిపారు. ఆదివారం వారు విలేఖరులతో మాట్లాడుతూ కార్మికవర్గం నేడు అనుభవిస్తున్న చట్టాలన్నీ బ్రిటీష్ కాలం నుంచి కార్మికులు పోరాడి సాధించుకున్నవేనన్నారు. అలాంటి చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నూతన లేబర్ కోడ్‌లను తీసుకొస్తుండటంవల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుందని వాటి రద్దుకై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి జరుగుతున్న సమ్మెలో కౌలు రైతులందరూ పాల్గొనడం జరుగుతుందన్నారు.

## నారసింహుని సన్నిధిలో తొలి ఏకాదశి వేడుకలు



జ్యోతుల ఊరేగింపులో గ్రామ మహిళలు.

గోరంట్ల జులై 6 ప్రభాతవార్త

గోరంట్ల మండలం లోని గుంతపల్లి గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రతి ఏడాది ఏకాదశి పండుగ వేడుకలు మూడు రోజుల పాటు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది,ఏకాదశి పండుగ సందర్భంగా ఆది వారం గ్రామం లోని మహిళలు,పిల్లలు జ్యోతుల ఉత్సవం నిర్వహించి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే దేవాలయం ప్రత్యేకంగా అలంకరించి,స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సిరెడ్డి, గ్రామ పెద్దలు జయచంద్ర రెడ్డి, వెంకటరెడ్డి, ఎంపీటీసీ ఓబుల్ రెడ్డి, అశోక్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మొహరంను శాంతియుతంగా జరుపుకోవాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ సుధాకర్, ఇతర పోలీసులు

రామగిరి, జులై 6 ప్రభాతవార్త

మొహరం పండగను శాంతియుతంగా జరుపుకోవాలని కోరుతూ, రామగిరి పోలీస్ శాఖ ప్రజలకు ఒక విన్నపం చేయుచున్నారు. పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకో వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రామగిరి పోలీస్ స్టేషన్‌లో బాధ్యత వహిస్తున్న ఎస్.ఐ జి. సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మొహరం పండగను సమాజం అన్ని వర్గాలూ పరస్పర గౌరవంతో, సమరసతతో జరుపుకోవాలి. చావిడి వద్దకు భక్తులు వచ్చే సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి. ఎవరైనా గొడవలు సృష్టించి ప్రజాశాంతికి భంగం కలిగించాలనే యత్నం చేస్తే, వారిపై కఠిన చర్యలు తప్పవు అని తెలిపారు. మొహరం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాధాస్వామి ఆశ్రమంలో రక్తదాన శిబిరం

కంబదూరు, జులై 06, ప్రభాతవార్త



రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కంబదూరు మండలం గుద్దెళ్ళ గ్రామ సమీపంలోని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో రాధాస్వామి, సోమ ఆజాయబ్ కృప ఆశ్రమం నందు ఆదివారం ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరం లో 63 మంది పాల్గొని రక్తాన్ని దానం చేశారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారి మరొక ప్రాణాన్ని కాపాడు గలిగిన వారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కంబాల తిమ్మారెడ్డి, వ్యవ స్థాపక అధ్యక్షులు దుర్గం చార్టబుల్ ట్రస్ట్ పటిల్ ఉదయ్ కుమార్ రెడ్డి, వ్యవ స్థాపకకార్యదర్శి కన్నేపల్లిచిత్తప్ప, రాధాస్వామి ఆశ్రమనిర్వాహకులు పాల్గొన్నారు.

## డ్రోన్లతో ప్రత్యేక నిఘా

పుట్టపర్తి, జులై 06, ప్రభాతవార్త



అమ్మగొండ పాలెం ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాలతో, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పర్యవేక్షణలో, రూరల్ ఎస్ఐ లింగన్న, తన సిబ్బంది పుట్టపర్తి రూరల్ స్టేషన్ పరిధిలోని అ వ ు గొ ం డ పా లె ం , కర్ణాటకనాగేపల్లి , వెంగళమ్మ చెరువు , వీరాంజనేయపల్లి ప్రాంతాలలో పొలాలు, శివారు ప్రదేశాలు, నిర్మానుష్య ప్రాంతాలలో నేరాలకు తావు లేకుండా డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశారు. జిల్లాలోని మండల కేంద్రం శివారు ప్రదేశాలు, నిర్మానుష్య ప్రాంతాలలో నేరాలకు తావు లేకుండా పోలీసులు డ్రోన్లతో నిఘా వేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఆ పోలీసు స్టేషన్ పరిధుల్లో డ్రోన్ ఎగురవేశారు. ఓపెన్ డ్రింకింగు, పేకాట, గంజాయి సేవించడం, ఈవ్ టీజింగ్, తదితర నేరాలు జరుగకుండా శివారు ప్రాంతాలతో పాటు తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి డ్రోన్ పంపి నిఘా ఏర్పాటు చేశారు. అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టే వేసే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు.

## పరంధామ రెడ్డిని అభినందించిన ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం



జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

కంబదూరు, జులై 06, ప్రభాతవార్త

కంబదూరు మండలం వెంకటంపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పరందామ రెడ్డి ని ఆదివారం రోజు పుట్టపర్తి లో జరిగిన ఏపీ రెడ్డి సంఘం , జిల్లా ప్రతినిధుల సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం అభివృద్ధి కోసం కృషి చేసిన ఆయనను అభినందిస్తూ సంఘం వ్యవస్థాపకులు గంగాలకుంట నరేష్ కుమార్ రెడ్డి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పరంధామ రెడ్డి మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలియజేశారు.

## 8 మంది పేకాట రాయులు అరెస్ట్

- రూ, 55,800/ నగదు, 5 ద్విచక్ర వాహనాలు 8 సెల్ ఫోన్లు స్వాధీనం

బుక్కపట్నం, జులై 06, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు, పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ పర్యవేక్షణలో , బుక్కపట్నం మండలంలోని మదిరే బైలు తాండ ఫారెస్ట్ లో పేకాట ఆడుతున్న స్థావరంపై ఎస్ఐలు లింగన్న, కృష్ణ మూర్తి, వారి సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న 8,మందిని అరెస్టు చేయడంతో పాటు వారి నుండి రూ,55,800,నగదు, 5, ద్విచక్ర వాహనాలు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లు , లింగన్న, కృష్ణమూర్తి తెలిపారు. జూదరులపై బుక్కపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు.

## ఘనంగా ఆషాడ ఏకాదశి పూజలు



మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

పుట్టపర్తి రూరల్ జులై 6 ప్రభాతవార్త :

పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి సమీపంలో కొండపై వెలసిన ఓబులేశ్వర స్వామి కి ఆషాడ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం కొండపై వెలసిన ఓబులేశ్వర స్వామికి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కొండ క్రింది భాగాన భక్తులకు ఆలయ కమిటీ ఛైర్మన్ వాసుదేవ రెడ్డి అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొండ క్రింది భాగాలు కళ్యాణ మండపం నిర్మాణం పూర్తి దశకు చేరుకుంది. అందులో పెళ్లి కుమార్తె, కుమారుడు విడిది గదుల నిర్మాణానికి కొత్తపల్లి బావిరెడ్డి లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. కళ్యాణ వేదిక నిర్మాణానికి వెంకటగారి పల్లి రాంభూపాల్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. కొండపై భాగాన దీప స్థంభం ఏర్పాటుకు సిద్ధం చేశామని దీపస్తంభం సైతం కొండపైకి తరలించామని దానిని వారం లోపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొండపైకి భక్తులు వెళ్లడానికి ప్రస్తుతం మట్టి రోడ్డు మాత్రమే కలదని వర్షాలు కారణంగా ప్రతి ఏడాది దారి గుంతల మయం అవుతుందని భక్తులు వెళ్లడానికి అసౌకర్యంగా ఉందని, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొండపైకి తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆలయ నిర్వాహకులు కోరారు. ఆలయ సమీపంలో రెండు రోజులు పాటు ఉన్నదాన కార్యక్రమాలు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహిస్తున్నామని ఇందులకు ఏకాదశి తొలి రోజున వాసుదేవ రెడ్డి రెండవ రోజు బూచేపల్లి , ఈడిగ రామప్పకుమారులు అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. పూజారి పెద్ద వెంకటరామప్ప, ఓబులేసు శ్రీరాములు కొండపై భక్తులకు ఎలాంటి అ సౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, దయ్యాల ఉమాపతి పి రంగారెడ్డి, రామచంద్రారెడ్డి, గూడూరు శంకర్, జయరామిరెడ్డి, చెన్నయ్య, ఆనంద్ ,ఓబుల్ రెడ్డి, వెంకట్ గారి పల్లి శంకరప్ప, పెద్ద సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్కమ్మదేవతల జలదీ



ప్రత్యేక అలంకరణలో అక్కమ్మగార్లు

ధర్మవరం, జులై 6(ప్రభాతావార్త)

పట్టణంలోని గుట్టకిందపల్లిలో ఆదివారం అక్కమ్మదేవతల జలదీ కార్య క్రమాన్ని పూజారులు మహేశ్, బయన్నలు ఘనంగా జరుపుకున్నారు. అక్కదేవతలను గుట్టకిందపల్లి సమీపంలోని వంకలోకి తీసుకెళ్లి జలదీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. అనంతరం అక్కడ అక్క దేవతలకు పంచామృ తాభిషేకం, పుణ్యా హవాచనం, శ్రీసూక్తపారాయణం చేప ట్టారు. అనంతరం అమ్మవారిని పుర వీదులగుండా గ్రామోత్సవం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు సత్కారం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి, జులై 6 ప్రభాతవార్త

పదోన్నతి పొంది బదిలీ అయిన ఉపాధ్యాయులను ఆదివారం మార్నింగ్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తొండపాడులో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌గౌడ్ గుత్తి పట్టణానికి ప్రధానోపాధ్యాయులుగా బదిలీ కావడం జరిగింది. అదేవిధంగా ఇసురాళ్లపల్లి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు రవికుమార్‌ను డి.హిరేహాళ్ ప్రధానోపాధ్యాయులుగా బదిలీ చేశారు. వీరిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శివశంకర్, ఫక్రుద్దీన్, డేనియల్, ఓబులరాజు, శ్రీనివాసులు, నాగేంద్రప్రసాద్, విజయభాస్కర్, ప్రవీణ్‌కుమార్, పాల్, సలీం, సేన ఖాజా, చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్ర, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా రంగనాథస్వామి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, జులై 6 ప్రభాతవార్త




వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల

తొలి ఏకాదశి సందర్భంగా మండల పరిధజలోని హెచ్‌డి హళ్లి గ్రామంలో వెలసిన పురాతన గుడ్డద రంగప్పస్వామి ఉత్సవ వేడుకల్లో రాష్ట్ర టిడపి ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ రంగనాథస్వామి కొండపై వెలిసిన పురాతన దేవాలయం. తొలి ఏకాదశిని పురస్కరించుకుని గ్రామస్తులు రంగురంగుపూలతో, విద్యుత్ దీపాలతో స్వామి మూల విరాట్‌ను అలంకరించారు. ఉత్సవ వేడుకల్లో గుండుమల తిప్పేస్వామిపాల్గొని రంగనాథసాస్వమి ఆశీర్వాదాన్ని పొందారు. ఈ సందర్భంగా గుండుమల మాట్లాడుతూ.. హిందూ సాంప్రదాయం ప్రకారం తొలి ఏకాదశి అనగా ఇది తొలి పండుగ. ఈ పండుగను హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకుంటారని తెలిపారు. స్వామి ఆశీస్సులు కూటమి ప్రభుత్వంపై, ప్రజలపై మెండుగా ఉండాలని దేవున్ని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్ జ శివకుమార్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శిల్పా కెంచు యాదవ్, నాయకులు మంజునాథ్, రాజన్న, భూతరాజు, రాజ్‌గోపాల్, శివన్న, సర్పంచు రంగప్ప, హరీష్, మంజునాథ్, సురేష్, సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, మల్లేష్, లింగప్ప, రామచంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

గుత్తి, జులై 6 ప్రభాతవార్త

గుత్తి జీఆర్‌పి పరిధిలోని మిడుతూరు బ్రిడ్జి సమీపంలో 40 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడి మృతి చెందాడు. ఇతని ఎడమ చేతిపై స్వప్న అని టాటూ మార్క్ వుంది. అంతకు మించి మృతుని వివరాలు తెలియరాలేదని జీఆర్‌పి ఎస్ఐ నాగప్ప తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



మృతి చెందిన వ్యక్తి

## జివిఎల్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు



జివిఎల్ నరసింహారావును సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల, జులై 6 ప్రభాతవార్త

మాజీ రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు తన పుట్టినరోజును పురస్కరించుకొని లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన నేపథ్యంలో ఆదివారం గోరంట్ల మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోరంట్ల బిజెపి మండల శాఖ అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ నేతృతంలో నియోజకవర్గ పార్టీ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, పూల గంగాధర్, భజంత్రీ శంకర, ఈశ్వర్‌రెడ్డి, కాచర్ల హరీష్ తదితరులు జివిఎల్ నరసింహారావును శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## భజంత్రీ లక్ష్మినారాయణప్ప పార్థివదేహానికి నివాళులు అర్పించిన నిమ్మల



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప

గోరంట్ల, జులై 6 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని 2వవార్డులో నివాసముంటున్న భజంత్రీ లక్ష్మినారాయణప్ప మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప వారి నివాసానికి చేరుకొని పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపి నిమ్మలతో పాటు మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, సాగు నీటి సంఘం అధ్యక్షులు ఆకుల చలపతి, చాకల రామచంద్ర, డీలర్ త్యాగరాజు, శ్రీధర్ తదితరులు వున్నారు.

## ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవ కార్యక్రమాలు

- సర్పంచు సరోజనాగేనాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

గోరంట్ల, జులై 6 ప్రభాతవార్త

పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం గ్రామసభను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ నరేంద్రకుమార్ హాజరై గ్రామీణ అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పట్టణంలో సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించాలని పంచాయతీ అధికారులకు, సిబ్బందికి సూచించారు, ప్రపంచ గ్రామీణ అభివృద్ధి దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.

**సర్పంచు భర్తకు వార్డు మెంబర్ మధ్య వాగ్వివాదం :**

గ్రామ పంచాయతీ సర్పంచు భర్త నాగేనాయక్‌కు 4వ వార్డు మెంబర్ సుబహాన్ మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. గత కొన్ని నెలలుగా 4వవార్డులో నెలకొన్న సమస్యలపై పనులు పూర్తి చేయాలని, పనులు చేపట్టాలని కోరినా పట్టించుకోవడంలేదని, వార్డు సభ్యులు చెప్పినా పట్టించుకోవడంలేదని వార్డు మెంబర్ సుబహాన్ వాదనకు దిగారు. దీంతో పంచాయతీలో సమస్యలు చాలా వున్నాయని, నీకు ఒక్కడికే పనులు ఇవ్వడం జరగదని, చేసే వాళ్ళు చాలా మంది వున్నారని, పంచాయితీ కార్మికులకే జీతాలు ఇవ్వడం లేదని, 3 నెలలుగా పెండింగ్‌లో వున్నాయని, సొంత నిధులతో పనులు చేపట్టి, బిల్లులు అయిన తరువాత డబ్బులు తీసుకుని జమ చేసుకోమని నాగేనాయక్ పేర్కొన్నారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో ఇతర సభ్యులు సర్ది చెప్పారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్‌కుమార్‌నాయక్, కక్కల రఘునాథ్‌రెడ్డి, వార్డు సభ్యులు నాగరాజు, శ్రీనివాసులు, బిజెపి మండల కన్వీనర్ బోయ లక్ష్మినారాయణ, బొట్టు శ్రీనివాసులు, రుషభ, చాంద్‌బాషాతో పాటు ప్రజలు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది తొలి అడుగు ఇక అన్ని అభివృద్ధి వైపు అడుగులు



ఇంటింటికి ప్రచారం చేస్తున్న తెదేపా నాయకులు

మడకశిర జులై 06 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన ముందడుగు కార్యక్రమంలో భాగంగా మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం ఎస్. రాజు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు పట్టణ పరిధిలోని 192 బూత్ 9 వార్డు మరియు 195 బూత్ 14వ వార్డ్ లలో సుపరిపాలన లో ముందడుగు కార్యక్రమంలో రెండు రోజులు గాను 100 గృహాలలో ఇంటింటికీ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మడకశిర పట్టణ అధ్యక్షులు నాగరాజు, మడకశిర పట్టణ జనరల్ సెక్రెటరీ తిమ్మరాజు, కౌన్సిలర్ ఉమా శంకర్, శ్రీనివాసులు క్లస్టర్ ఇంచార్జ్ బేగార్లపల్లి రవి, కో క్లస్టర్ ఈశ్వర్, 9 వ వార్డు అధ్యక్షులు గుజరి నాగరాజు, యూనిట్ ఇన్చార్జులు జుంజున్న, ఓం ప్రకాష్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొని సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచిత సిలిండర్లు తల్లికి వందనం రేషన్ పంపిణి పలు ప్రభుత్వ పథకాల గురించి వివరించి మరియు మడకశిర ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ చేస్తున్న అభివృద్ధిని వివరించి తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## ఆర్డిటి హాకీ అకాడమీకి ఎంపికవడం మా అదృష్టం

కళ్యాణదుర్గం రూరల్ జూలై 6 ప్రభాతవార్త



ఆర్డిటి హాకీ అకాడమీకి ఎంపికైన విద్యార్థులు

గత కొన్ని సంవత్సరాల నుంచి హాకీ శిక్షణ తీసుకుంటూ 2025 సంవత్సరం అనంతపురంలో ఆర్డిటి మైదానంలో జరిగినటువంటి హాకీ క్రీడా శిక్షణ గాను 200 మంది విద్యార్థులు పాల్గొనగా ఇందులోంచి మన కళ్యాణదుర్గం నియోజక వర్గానికి చెందిన 5 మంది అమ్మాయిలను ఆర్ డి టి హాకీ అకాడమీ వారు సెలక్ట్ చేసుకుని భోజన వసతి సౌకర్యం, మరియు అంతర్జాతీయ స్కూల్ లో విద్యకు ఎంపిక చేయడం జరిగినది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మరియు కళ్యాణదుర్గం నియోజకవర్గ క్రీడాభిమానులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎంతో సహాయ సహకారాలు అందించినటువంటి గ్రీంకో సంస్థ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగినది. మరియు హాకీ కళ్యాణదుర్గం క్లబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి తిమ్మరాజు, హాకీ మారమ్మపల్లి క్లబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.బాబు, ట్రెజరర్ రఘు, కర్ణం చిక్కప్ప స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, కుల్లాయప , హాకీ కోచ్ అక్రం భాష, మరియు కళ్యాణదుర్గం సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేయడం జరిగినది. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం హాకీ క్లబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. తిమ్మ రాజు మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పిల్లలకు వివరించడం జరిగినది.

## ఘనంగా ఏకలవ్యుడి జయంతి

కంబదూరు, జూలై 06, ప్రభాతవార్త



ఏకలవ్యుడి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

కంబదూరు మండల కేంద్రంలో ఏకలవ్యుడి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎరుకుల సంఘం నాయకులు ఏకలవ్యుడి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మవతమ్మ తిమ్మప్ప, ఎరుకుల సేవా సంఘం మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, ఏపీ ఎరుకల సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నూతి మడుగు రమేష్, ఎర్రబండ వెంకటేశప్ప, అండేపల్లి తిరుపాల్, రామలింగప్ప, యల్లప్ప, నాగేంద్ర పాల్గొన్నారు.

## అర్ధాంతరంగా నిలిచిపోయిన నాడు నాడు భవనాలు

- పనిచేయని ఆర్వో ప్లాంట్‌లు



ఎరడికేరలో అర్ధాంతరంగా నిలిచిపోయిన నాడు నేడు భవనం

బ్రహ్మసముద్రం జూలై 6 ప్రభాతవార్త

గత ప్రభుత్వ హయాంలో మండల వ్యాప్తంగా పాఠశాలలలో నాడు నేడు పనులు చేపట్టి అర్ధాంతరంగా భవనాలు నిలిచిపోయాయి పాఠశాల కమిటీలు అధికారులతో కుమ్మక్కై నాడు నేడు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టం వచ్చినట్టు పనులు జరిగాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి గడిచిన ఐదు సంవత్సరాలలో నాడు నేడు పనులలో పురోగతి కరువై అర్ధాంతరంగా భవనాలు ఎక్కడికి అక్కడ నిలిచి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి దీనికి తోడు విద్యార్థులకు మంచినీరు అందించాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం పాఠశాలలకు ఆర్వో ప్లాంట్లను మంజూరు చేసి ఆర్వో ప్లాంట్లలో నాణ్యత కరువైన ఆర్వో ప్లాంట్లను పాఠశాలలకు అందించిన ప్రభుత్వం ఆరో ప్లాంట్లు వచ్చిన నెలలోపలే పనిచేయక వృధాగా మూలన పడేసి ప్రజల సొమ్ము విద్యార్థులకు ఉపయోగపడకుండా చేసిన అధికారులు గానీ ఉన్నతాధికారులు గాని ఆర్ఓ ప్లాంట్ల విషయంపై నోరు మెదపకుండా నాసిరకపు ఆర్వో ప్లాంట్లో పాఠశాలలకు అందించిన నోరు మెదపని అధికారులపై ప్రజల్లో పలు అనుమానాలకు దారితీస్తున్నాయి ఇప్పటికైనా ఇప్పటి ప్రభుత్వం స్పందించి నాడు నేడు పనులను పునరుద్ధరించి ఆర్ ఓ ప్లాంట్ల విషయంపై స్పందిస్తారా వేచి చూడాలి

## ఘనంగా మండలంలో మొహర్రం వేడుకలు

బ్రహ్మసముద్రం జూలై 6 ప్రభాతవార్త



బ్రహ్మసముద్రం మండల పరిధిలోని ఎరడికెర, వేపులపర్తి, భైరసముద్రం, బ్రహ్మ సముద్రం తదితర గ్రామాలయందు మొహరం వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తప్పెట తాళాలతో ఇంటినుండి మసీదు వరకు ఊరేగింపుగా పూల హోరాలు చక్కెర పానకం తదితర వాటిని తీసుకెళ్లి చదివింపులు చేయించుకొనిబక్తులకు పంచి పెట్టారు ఊరేగింపుగా భక్తి శ్రద్ధలతో పీర్లను జలది కి తీసుకెళ్లారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బ్రహ్మ సముద్రం పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి



జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి టిడిపి నాయకులు నివాళులర్పిస్తున్న దృశ్యం

కంబదూరు, జూలై 06, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని టిడిపీ పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడిగా ,సంఘసంస్కర్తగా, రాజకీయ నాయకుడిగా, దేశానికి ఆయన అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వంలో పలు శాఖల్లో తన పని తీరుతో ఆయన తనదైన ముద్రలు వేశారన్నారు. దేశంలోని అసమానతలను రూపుమాపాలన్న లక్ష్యంతో తన జీవితాంతం జగజ్జీవన్ చేసిన కృషి నేటికీ అనుసరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, సీనియర్ నాయకులు ఆవుల తిప్పే స్వామి, మారుతి, విజయ్ కుమార్ ,మల్లికార్జున, యుగంధర్ ,మల్లేష్ ,ముత్యాలు రవి తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగుకు హాజరు కానున్న ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, జులై 6 ప్రభాతవార్త

సోమవారం 7వ తేది సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కెంకెర, పి.బ్యాడిగెర, హెచ్‌డి హళ్లి గ్రామాలకు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరు అవుతారని, ఉదయం 11 గంటలకు హాజరు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ కన్వీనర్ కుమారస్వామి కోరారు.

## సైనిక సంక్షేమ సంఘం సమావేశం



సైనిక సమావేశంలో పాల్గొన్న సభ్యులు

కళ్యాణదుర్గం టౌన్ జూలై 6 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఉన్నటువంటి సైనికులు, మాజీ సైనికులు మరియు వారి కుటుంబ సభ్యులు కళ్యాణదుర్గం పట్టణం నందు సమావేశమై కళ్యాణదుర్గం నియోజకవర్గం సైనిక సంక్షేమ సంఘం ( రిజిస్టర్ నెంబర్ 215/2024) విధి విధానాలను మరియు భవిష్యత్ కార్యచరణ గురించి చర్చించడం జరిగింది. నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులను మరియు అధికారులను కలిసి సైనికులకు మాజీ సైనికుల హక్కులను, ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి ప్రతిఫలాలను సాధించడంలో సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ముందుంటామని మరియు సమాజ శ్రేయస్సు కోసం తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో సైనికులు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీసేకూరి అమర్ నాథ్, వైస్ ప్రెసిడెంట్ దత్తయ్య, జాయింట్ సెక్రెటరీ నారాయణ స్వామి, సలహాదారుడు శ్రీనివాసమూర్తి మరియు సీనియర్ మాజీ సైనికులు, సెలవుల పై వచ్చిన సైనికులు, సైనిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గోణాల పీర్లకు వెండి గుర్రం మొక్కు చెల్లించిన మరియప్ప

కనేకల్లు జులై 06 ప్రభాతవార్త



గోనాల పేర్లకు వెండి గుర్రం సమర్పించిన దృశ్యం

కనేకల్లు మండల కేంద్రంలో వెలసిన గోనాల పీర్ల దేవులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేలూరు మరియప్ప కుటుంబ సభ్యులు వెండి గుర్రాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనేకల్ మండల వ్యాప్తంగా ఆదివారం పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. తొమ్మిదవ రోజు రోజున గ్రామంలోని అనేక చోట్ల పీర్ల స్వామివార్లకు భక్తులు మొక్కుబడులు చెల్లిస్తూ వెండి తొడుగులు, పానకాలు, చక్కెర తుకాలు వివిధ రకాలుగా భక్తులు ముక్కులు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు, అగ్నిగుండంలో భక్తులు తమ మొక్కలు మొక్కుబడిగా ఉప్పును ఎండిన మొద్దులను అగ్నిగుండంలో వేసి ముక్కలు తీర్చుకున్నారు ,ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు పేర్ల ఊరేగింపు కార్యక్రమం లో భాగంగా మొదలుకొని భక్తుల నడుమ ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తరు. సోమవారం పదవ రోజున మధ్యాహ్నం నాలుగు గంటలకు పీర్లు ఊరేగింపుగా మొదలుకొని అనంతరం అన్ని పీర్లు కలిసి జలదికి వెళతారు. బుధవారం రోజున రోజున ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కనేకల్ పోలీస్ సిబ్బంది ప్రత్యేక సిబ్బందిని నియమించారు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తును ఎస్ఐ నాగ మధు నిర్వహించారు.

## భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు



మోదుగులకుంట రామాలయం లో భజన చేస్తున్న గ్రామస్తులు

తాడిమర్రి జూలై 6 (ప్రభాతవార్త)

మండల వ్యాప్తంగా ఆదివారం తొలి ఏకాదశి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు చిల్లవారి పల్లి కాటి కోటేశ్వర క్షేత్రంతోపాటు మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయాలలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోదుగులకుంట గ్రామ రామాలయం లో భక్తులు సీతారాముల వారి కి ప్రత్యేక పూజలు చేసి అనంతరం భజన కార్యక్రమంతో పాటు స్వామివారికి హారతి, తీర్థ ప్రసాదాలు,నైవేద్యాలు సమర్పించి పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమాలకు హాజరైన భక్తులకు ఆలయ కమిటీలఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు.

## 8 నుంచి 31 వరకు పేద ప్రజలకు ప్రమాద బీమా కార్యక్రమం

ఎం యస్ యస్ సేవా సంస్థ అధ్యక్షులు సాధిక్.

అనంతపురం రూరల్, జూలై 06 ప్రభాతవార్త



సాదిక్

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఎం యస్ యస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయతీ లోని ప్రతి పేద కుటుంబము లోని ఒక్కరికి ఎం యస్ యస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రమాద బీమా రూ.2 లక్షలు చేయించడం జరుగుతున్నదని ఎం ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ తెలిపారు. జూలై 08వ తేది మంగళవారం నుంచి జూలై 31వ తేది వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రమాదబీమా వయస్సు 18 నుంచి 70 సంవత్సరాల లోపు వయస్సు వారు అర్హులు అన్నారు. ప్రమాద బీమా పథకం సౌకర్యం ఉచితంగాకల్పిస్తుంది కనుక ప్రమాద బీమా పథకం చేయించుకునే సభ్యుడులేదా సభ్యురాలు ప్రమాద బీమా పథకం అయ్యే డబ్బును బ్యాంకు వారికి ఎం యస్ యస్ సేవా సంస్థ స్తేజ మచేస్తుందన్నారు. రుద్రంపేట పంచాయతీలోని పేద కుటుంబం వారు ఎవరైతే ఎం యస్ యస్ సేవా సంస్థ ద్వారా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఈ పథకం చేయించుకున్న వారు మరణిస్తే ఎం యస్ యస్ సేవాసంస్థ ద్వారా 5000 రూపాయాలు కుటుంబములోని ఎవరైనా మరణిస్తే తక్షణ ఆర్థిక సహాయం అంత్యక్రియలకు 2,500 రూపాయాలు ఆర్థిక సహాయము ఎం యస్ యస్ సేవాసంస్థ అందజేయడం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డు జిరాక్స్, భీమా దారుడు నామినీ పేరుకుటుంబం పెద్ద మొబైల్ ఫోన్ నెంబర్, ఈ నాలుగు ప్రూఫ్‌లు మీ బ్యాంకు కు సంబంధించిన ఇన్సురెన్స్ అప్లికేషన్ పై సంతకం చేసి ఎం యస్ యస్ సేవా సంస్థ సిబ్బందికి, అందజేయాలి, రుద్రంపేట పంచాయతీలో ప్రతి పేద కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

## పాముగాయిలో భక్తిశ్రద్ధలతో చిన్న సరిగెత్తు



పాముగాయి గ్రామం లో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జూలై 06 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి పంచాయతీ పాముగాయి గ్రామంలో చిన్న సరిగెత్తు పీర్ల పండుగ బ్రహ్మోత్సవ కార్యక్రమాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలుఘనంగానిర్వహించారు. చిన్న సరిగెత్తు పీర్ల పండగ లో భాగంగా ఆదివారం గ్రామ ప్రజలు చిన్న చెరిగెత్తు పీర్ల పండుగ మహోత్సవాని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించి గ్రామంలోని వీధులలో పేర్లను ఊరేగింపు మహోత్సవాన్ని నిర్వహించారు.

## గుత్తిలో ఘనంగా మొహరం వేడుకలు

- స్వాములను దర్శించుకున్న ఎమ్మెల్యే జయరాం



స్వాములను ఎమ్మెల్యే జయరాం దర్శించుకుంటున్న దృశ్యం

గుత్తి, జూలై 6 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో ఆదివారం మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దసరిగెత్తు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బారె ఇమామ్ స్వాములవారిని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, పార్టీ ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు. తమ మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మకానం కమిటీ సభ్యులు వారికి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం రాత్రి బారె ఇమామ్, పగ్గాల పీరు, డాల్ హుస్సేన్, అలే అక్బర్ తదితర పీర్లను ప్రత్యేకంగా అలంకరించి చావడి నుండి పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా స్వాములవారికి ప్రజలు తమ మొక్కులను చెల్లించుకుని ప్రత్యేక పూజలు గావించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. కాగా సోమవారం జలధి కార్యక్రమం నిర్వహించనున్నారు.

## సర్ థామస్ మన్రో వర్ధంతి వేడుకలు



మన్రో సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 6 ప్రభాతవార్త

పట్టణంలో ఆదివారం కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో అప్పటి దత్త మండలాల కలెక్టర్ సర్ థామస్ మన్రో 198వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమాధి వద్ద పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. రైతులకు ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్‌బాషా, కోట గైడ్ రమేష్, సుధాకర్‌నాయుడు, దస్తగిరి, నిజాం, హెచ్‌ఎం జిలాన్, రాజేంద్ర, సురేష్, నరసింహ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## జలధికి తరలిన పీర్లు

వజ్రకరూరు జూలై 6 ప్రభాతవార్త



నిప్పుల గుండంలోకి దిగుతున్న హిమామ్ ఖాసీం పీర్లు

మండల కేంద్రంలో తొమ్మిది రోజులుగా నిర్వహించిన మొహరం వేడుకలు ఆదివారం జలధి కార్యక్రమంతో ముగిసాయి. ఈ వేడుకలను గ్రామస్తులు కన్నుల పండుగల నిర్వహించారు. తెల్లవారుజామునే హిమామ్ ఖాసిం పిర్లు నిప్పుల గుండంలోకి లోకి దిగారు. ఈ వేడుకను చూడటానికి గ్రామంలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలించారు. పీర్లతో పాటు యువకులు భక్తిశ్రద్ధలతో అత్యంత ఉత్సాహంగా నిప్పుల పై నడిచారు. సాయంత్రం జలధి కార్యక్రమానికి తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా యువకులు డబ్బులు కొడుతూ కొడుతూ, నృత్యాలు చేస్తూ వీళ్ళతో పాటుగా సవారి తీసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందబోస్తూ నిర్వహించారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు



జగ్జీవన్‌రామ్ విగ్రహం ముందు నివాళులర్పిస్తున్న నాయకులు

గుంతకల్లు, జూలై 6 ప్రభాతవార్త

సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ 39వ వర్ధంతి వేడుకలను ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కెఎల్ స్వామిదాస్ మాదిగ, సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం, వారి హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అన్నారు. కేంద్ర రక్షణ శాఖ, కార్మిక, వ్యవసాయ శాఖలు, కమ్యూనికేషన్స్ మంత్రిగాను భారతదేశానికి అనేక సేవలు అందించిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు. ప్రధానంగా ఆయన కుల వివక్షత రూపుమాపడానికి ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. అంతకుముందు ఆర్‌అండ్‌బి అతిథిగృహం ముందు వున్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసరి హరిబాబు, నాయకులు చిన్నరాయుడు, ఉలిగప్ప, వసంత్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ నాయకులు మోహన్ మాదిగ, రాంబాబు, జయరాం పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెకు వేలాదిగా తరలిరండి



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మహేష్

గుంతకల్లు, జూలై 6 ప్రభాతవార్త

ఈ నెల 9న తలపెట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికులు వేలాదిగా తరలిరావాలని హమాలీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మహేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక బిటి పక్కీరప్ప భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఏఐటియుసి మండల అధ్యక్షులు సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మహేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడ్లు గా మార్చి కార్మికులపై ఉక్కుపాదం మోపిందని ధ్వజమెత్తారు. 8 గంటల పని దినాన్ని కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలైనా బిఎస్‌ఎన్‌ఎల్, పోస్టల్ డిపార్ట్‌మెంట్, బ్యాంకింగ్, ఎయిర్వేస్, ఎల్ఐసి, తదితర ప్రభుత్వ సంస్థలన్నింటిని ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పరాదనే ప్రధాన డిమాండ్లతో సమ్మెను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పట్టణ కార్యదర్శి రామదాస్, జిలాన్, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, ఐఎన్‌టిసి నాయకులు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల నడుమ మోహర్రం పర్వదిన వేడుకలు

-తెల్లవారుజామున అగ్నిగుండాల ప్రవేశం చేసిన పీర్లు

-నేటి నుండి మొదలవనున్న చిన్నపీర్ల పండుగ



పీర్ల చావిడి ముందుగల అగ్నిగుండ ప్రవేశం దృశ్యం

ఉరవకొండ, జూలై 6 ప్రభాతవార్త

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే మోహర్రం పండుగ వేడుకలు ఉరవకొండలో ఆదివారం వైభవంగా జరిగాయి. శనివారం రాత్రి పెద్ద సరిగెత్తు సందర్భంగా పట్టణంలోని పీర్ల చావిళ్ల భక్తులతో కిటకిటలాడాయి. పీర్లకు గొడుగులు, వస్త్రాలు, ఇతరత్రా బంగారు, వెండి ఆభరణాలు అందించడంతోపాటు చక్కెర, బెల్లం తులాభారాలతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. రాత్రే పీర్ల చావిళ్ల ముందు అగ్నిగుండాలు వెలగించగా ఆదివారం తెల్లవారుజామున పీర్లు అగ్నిగుండాల ప్రవేశం చేశాయి. పట్టణంలో కొలువుదీర్చిన పీర్లను సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక ప్రార్థనల అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపులు లేకుండా స్థానిక జైనబ్బీ దర్గావద్ద కలయిక, పరస్పర ఆలింగనాల అనంతరం జలధికి కార్యక్రమం నిర్వహించారు. బావులు, చేతి పంపులవద్ద పీర్లను శుభ్రంచేసి ఆభరణాలు, వస్త్రాలను ప్రత్యేక పెట్టెల్లో భద్రపరిచి ప్రార్థనల అనంతరం చావిళ్లకు చేర్చారు. దీంతో 10 రోజులపాటు కొనసాగిన పెద్ద మోహర్రం వేడుకలు ముగియగా సోమవారం రోజు నుండి చిన్న పీర్ల పండుగ ప్రారంభం కాకుంది. కాగా ఉరవకొండలోని కొన్ని పీర్ల చావిళ్ళతోపాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఆదివారం పెద్ద సరిగెత్తు కొనసాగింది. పీర్ల పండగ సందర్భంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## కొనసాగుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్



చాబాల రోడ్డులో పెద్ద ముగురు కాలువను జేసీబీతో శుభ్రం చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 6 ప్రభాతవార్త

పట్టణంలో మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోంది. అందులో భాగంగా ఆదివారం పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్ చాబాల రోడ్డులోని ప్రధాన మురుగునీటి కాలువలో పూడిక, మురుగును జేసీబీతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో చెత్తాచెదారం తొలగించి మురుగునీటి కాలువను శుభ్రం చేయించి పొడి సున్నం చల్లించి, దోమలు వ్యాప్తి చెందకుండా మందుల పిచికారి లాంటి చర్యలు కొనసాగుతున్నా యన్నారు. ప్రజలు చెత్తా చెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ పారబోయకుండా ఇంటివద్దకు వచ్చే క్లాప్ మిత్రలకు పొడి, తడి చెత్తలను వేరువేరుగా అందించి పట్టణం పరిశుభ్రంగా ఉండటానికి సహకరించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో ఆషాడ తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు



వెంకటేశ్వరస్వామిను దర్శించుకొంటున్న భక్తులు

ఉరవకొండ, జూలై 6 ప్రభాతవార్త

ఆషాడ తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగాయి. తొలి ఏకాదశి రోజు నుండి శ్రీమహా విష్ణువు యోగ నిద్రలోకి వెళ్తారని చెబుతుంటారు. తొలి ఏకాదశి రోజున ఏ చిన్న పనిచేసినా అది వెయ్యి రెట్లు ఫలితాలను ఇస్తుందని చెబుతుండటంతో అనేక మంది ఉపవాస దీక్ష చేపట్టారు. పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోగల పురాతన పాండురంగ స్వామి ఆలయంలో పాండురంగస్వామి, రుక్మాదేవి అమ్మవార్లకు విశేష అభిషేకాలు, పూజలు కొనసాగాయి. స్థానిక భద్రప్పబావి వీధిలోని వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. విఠల్ రుక్మిణీ ఆలయంలో విఠల్ భగవానుడు, రుక్మిణీదేవి అమ్మవార్లకు అభిషేకాలు, పూజలు జరిగాయి. యాదవ కళ్యాణ మండపంవద్దగల వేణుగోపాలస్వామి ఆలయంలో విశేష పంచామృతాభిషేకం, తులసి అర్చన పుష్పాలంకరణ, ప్రసాద వితరణ కార్యక్రమలు కొనసాగాయి. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపించారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

- భారీ ర్యాలీ, ఏకలవ్యుని చిత్రపటానికి క్షీరాభిషేకం, కేక్ కటింగ్



ప్రధాన కూడళిలో కేక్ కట్ చేస్తున్న ఎరుకల సంఘం సభ్యులు

ఉరవకొండ, జూలై 6 ప్రభాతవార్త

ఏకలవ్య జయంతి వేడుకలు ఆదివారం ఉరవకొండ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద నుండి ఏకలవ్యుని చిత్రపటంతో డప్పువాయిద్యాల నడుమ బాణాసంచా పేల్చుతూ భారీ ఊరేగింపు నిర్వహించి క్లాక్‌టవర్ కూడళిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక కవితా హోటల్ కూడళిలో ఏకలవ్యుని చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి అక్కడే కేక్ కోసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం నాయకులు మాట్లాడుతూ తనకు విలువిద్య నేర్పించడానికి నిరాకరించిన ద్రోణాచార్యుడి విగ్రహాన్ని ముందు పెట్టుకొని ఏకలవ్యుడు విలువిద్యలో అసాధారణ నైపుణ్యాన్ని పొందిన మహనీయుడన్నారు. ఆయన ద్రోణాచార్యున్ని గురువుగా భావించి అడిగిన వెంటనే గురుదక్షిణగా తన కుడిచేతి బొటనవేలును కోసి ఇచ్చి గురుభక్తిని చాటుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవైఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలేగుండ్ల శేఖర్, నియోజకవర్గ అధ్యక్షుడు గంగన్న, ప్రధాన కార్యదర్శి సాకే పురుషోత్తం, కార్యదర్శి వై.వీరేష్, మండల అధ్యక్షులు వై.రాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వై.సత్తి, సెక్రెటరీ నాగరాజు, పట్టణ అధ్యక్షులు వీరేంద్ర, ప్రధాన కార్యదర్శి వై.హనుమంతు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వై.అజ్జప్ప, కార్యదర్శి శ్రీహరి, నాయకులు నరసింహులు, మహేంద్ర, ఆంజినేయులు, సుబ్బరాయుడు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

